సాయిబాబా ఆలయంలో అన్నదానం

వెస్ట్ మారేడ్‌పల్లిలోని సాయిబాబా ఆలయంలో గురువారం కాంగ్రెస్ నాయకుడు శ్రీ గణేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ...సాయి బాబా ఆశీర్వాదం కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

– మారేడ్‌పల్లి, మార్చి 28

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

రామంతాపూర్: పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వాకర్స్‌ను గురువారం బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కలిశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ కాంగ్రె స్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరున 66 హామీలు,400 సమస్యలను ప్రస్తావించారన్నారు. మూడు నెలల్లో సీఎం రేవంత్‌రెడ్డికి కండ్లు నెత్తికి ఎక్కాయన్నారు .ఓటర్లు విజ్ఞులు రాజకీయాల పట్ల పూర్తి అవగాహన ఉన్నవారన్నారు. మంచి మనుస్సుతో ఆశీర్వదించి ఓటు వేసి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు పాల్గొన్నారు.

వృద్ధులకు అండగా ఉంటాం

మెహిదీపట్నం: వృద్ధులకు అండగా ఉంటాం అని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నా రు. ప్రభుత్వ అధికారులు వృద్ధులకు పథకాలను అందించడానికి కృషి చేయాలని, వారికి ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. గురువారం టోలిచౌకిలో ఎమ్మెల్యేను వృద్ధులు కలిసి తమ సమస్యలను విన్నవించారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి
పద్మారావుకు జైన్ సమాజ్ మద్దతు

సికింద్రాబాద్,మార్చి 28: బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి తమ మద్దతును ప్రకటిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న పద్మారావు గౌడ్‌కు జైన్ సమాజ్ తన మద్దతును ప్రకటించింది. ఈ సందర్భంగా సమాజ్ ప్రతినిధులకు పద్మారావు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..జైన్ సమాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

పద్మారావును కలిసి తమ మద్దతును తెలుపుతున్న జైన్ సమాజ్ ప్రతినిధులు

పెద్దతోకట్ట చింతల్ బస్తీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో భాగంగా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డికి పండ్లు తినిపిస్తున్న ముస్లిం సోదరుడు

'ఇఫ్తార్ విందు' సోదరభావాన్ని పెంపొందిస్తాయి

బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

కంటోన్మెంట్/బొల్లారం, మార్చి 28: పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. న్యూ బోయిన్‌పల్లి పెద్దతోకట్టలోని చింతల్‌బస్తీలో దర్గాలో ముస్లింలు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. అనంతరం సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జక్కుల మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముస్లింలు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి, అల్లా కృపకు పాత్రులవుతారన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో అఖిల్ బాబా, హసీన్ ఖాన్, ఇర్ఫాన్, తారీఖ్, ముక్తార్, రిజ్వాన్, సాజిద్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ ఎనిమిదో వార్డులో..

కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు బొల్లారం మజీద్ అల్హాబీబ్ చరం దర్గాలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ గణేష్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మత సామరస్యానికి ప్రతీక రంజాన్,రంజాన్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయ ప్రకాశ్, అయాద్,ఆఫీజ్ ఉద్దీన్,సయ్యద్ అంజద్, జావీద్,హమీద్ తదితరులు పాల్గొన్నారు.



బోర్డు పరిధిలోని రెండో వార్డు శివనగర్‌లోని శ్రీ కాశీ శివలింగేశ్వర స్వామి ఆలయ 35వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై మహా రుద్రాభిషేకం, మహారుద్ర హోమంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆధ్యాత్మిక సేవా సమితి ప్రతినిధులు ఎన్. కృష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షులు గడప రాములు, ఉపాధ్యక్షులు మాడుగుల జనార్దన్, కార్యదర్శి మూట ఐలయ్య, భక్తులు పాల్గొన్నారు.

రెండో వార్డులోని శివనగర్‌లో కొలువై ఉన్న శ్రీ కాశీ లింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మహారుద్ర హోమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, పలువురు నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

– కంటోన్మెంట్, మార్చి 28

కలుషిత నీరు రాకుండా కృషి చేస్తా
బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

న్యూ బోయిన్‌పల్లి కడక్‌పురాలో స్థానికులతో కలిసి కలుషిత నీటిని పరిశీలిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

కంటోన్మెంట్, మార్చి 28: న్యూ బోయిన్ పల్లి కడక్‌పురాలో పదిహేను రోజులుగా తాగునీటితో పాటు మురుగునీరు సరఫరా అవుతున్నదని సమస్యను బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం జంపన ప్రతాప్ కడక్ పురాలో పర్యటించి నల్లాల ద్వారా సరఫరా అవుతున్న మురుగునీటిని పరిశీలించారు. 25 ఏండ్ల క్రితం వేసిన పైపులైన్ శిథిలావస్థకు చేరిందని అధికారుల దృష్టికి తీసుకెళ్లి నూతన పైపులైన్లు వేసే విధంగా చర్యలు తీసుకుంటామని జంపన ప్రతాప్ స్థానికులకు హామీచ్చారు. అదేవిధంగా వాటర్ వర్క్స్ అధికారులకు ఫోన్ చేసి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ్, చోటు, కుమార్, సిరాజ్, శౌకత్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేత

తిరుమలగిరి పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు కమ్యూనిటీ అవుట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా గురువారం చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సాగర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠశాలలో క్రమశిక్షణతో పాటు ఇతరులకు సాయం చేసే అలవాటును పెంపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. – బొల్లారం,మార్చి 28:

ఐక్యతతో కార్మికులు హక్కులను సాధించుకోవాలి

హిమాయత్‌నగర్,మార్చి28: రాష్ట్రంలోని కార్మికవర్గం ఐక్యమై హక్కులను సాధించుకోవాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి పిలుపు నిచ్చారు. గురువారం హిమా యత్ నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారి వ్యవస్థను అంతం చేసి ,శ్రమదోపిడీ నుంచి విముక్తి కావల్సిన అవసరం ఉందని అన్నారు.దేశంలో మతతత్వ శక్తులు బల పడితే లౌకికవాదం,ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి పెను ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు.

పారిశుధ్య సిబ్బంది అవగాహన ర్యాలీ

ఈ– సేవ వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బంది

ముషీరాబాద్, మార్చి 28: బస్తీలు, కాలనీల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రజలు సహకరించాలని, రోడ్లపై చెత్త వేయకూడదని కోరుతూ జీహెచ్ఎంసీ సర్కిల్–15 పారిశుధ్య సిబ్బంది, అధికారులు గురువారం అడిక్‌మెట్ డివిజన్‌లోని పలు బస్తీల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్లపై ఇష్టం వచ్చినట్లు చెత్త వేయకుండా ఆటో టిప్పర్‌లు, రిక్షాలను సద్వినియోగం చేసుకొని సహకరించాలని నినాదాలు చేశారు. రాంనగర్ ఈ సేవా వద్ద నిర్వహించిన ర్యాలీలో పారిశుధ్య విభాగం సూపర్ వైజర్ గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకుడు నేత శ్రీనివాస్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో నీటి సమస్య పరిష్కారం

వేసవిలో కాలనీలలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే కాలే రు వెంకటేశ్ చర్యలు తీసుకుంటున్నట్లు గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు పి.సంతోష్ అన్నారు. గోల్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కొన్ని రోజులుగా చేతిపంపులు పాడవడంతో బస్తీ ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గురువారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సొంత ఖర్చుతో వెంటనే చేతి పంపునకు మరమ్మతులు చేయించి, స్థానికులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రోహిత్, శ్రీనివాస్, సద్దాం, కిషన్, మోహిన్, శంకర్, రాజు పాల్గొన్నారు. – కాచిగూడ, మార్చి 28

విద్యార్థులకు కెరీర్ అవేర్నెస్

చిక్కడపల్లి, మార్చి 28 : బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో గురువారం లా కళాశాల, ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో లా విద్యార్థులకు కెరీర్ అవేర్నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూ ఢిల్లీకి చెందిన ఐసీఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ సీఎస్ రాజవోలు వెంకటరమణ, ఐసీఎస్ఐ హైదారాబాద్ చాప్టర్ చైర్మన్ సీఎస్ లక్ష్మీనారాయణ గుప్తా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు వారి న్యాయ అధ్యయనాలతో పాటు కంపెనీ సెక్రటరీ కోర్సును అభ్యసించే అవకాశం గురించి వివరించారు. కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ న్యాయ విద్యాను కలపడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ సృజన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యాసంస్థల కార్యదర్శి జి.వినోద్ పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో పాల్గొన్న రాజవోలు వెంకటరమణ, లక్ష్మీనారాయణగుప్తా

సికింద్రాబాద్ జై స్వరాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా థామస్

అడ్డగుట్ట, మార్చి 28 : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం జైస్వరాజ్ పార్టీ అభ్యర్థిగా ఆర్ ఎస్‌జె థామస్‌ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస రావుగౌడ్ ఖరారు చేశాడు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ మెట్టుగూడలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా థామస్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి థామస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఎంపీగా పోటీ చేసే అవకాశాన్ని కల్పించిన జై స్వరాజ్ పార్టీకి, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆలయ హుండీ లెక్కింపు

వెంగళరావునగర్, మార్చి 28: జీటీఎస్‌కాలనీలోని షిర్డీ సాయిబాబా దేవాలయం హుండీ లెక్కింపు మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ఈవో జె.జయరామయ్య, పాలక మండలి చైర్మన్ చిన్న రమేశ్, ప్రధాన అర్చకులు దేవేందర్‌శర్మ సమక్షంలో లెక్కించారు. మూడు నెలలకు గాను హుండీల ద్వారా రూ.1,94,132 ఆదాయం సమకూరింది. లెక్కింపు కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యనారాయణ, సిబ్బంది క్లర్క్ జగదీశ్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

హైదరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిని గెలుపించుకుందాం

బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన సునీల్ బిడ్లాన్ తదితరులు

కాచిగూడ,మార్చి 28: పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సహకరించాలని బీఆర్ఎస్ నాయకుడు సునీల్ బిడ్లాన్ అన్నారు. గురువారం గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌కు మద్దతు ప్రకటించి, మాట్లాడుతూ ఉద్యమనేత, మాజీ సీఎం కేసీఆర్ స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, పోరాడిన నాయకుడని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ఓడించి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి, కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, బబ్లూసింగ్, అంటోని తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పూడికతీత పనులు

జూబ్లీహిల్స్, మార్చి 28: యూసుఫ్‌గూడ సర్కిల్‌లో వరద ముంపు సమస్యలు తలెత్తకుండా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నాలాల్లో, వరద కాలువల్లో వ్యర్థాలు తొలగింపు పనులను ముమ్మరంగా చేపడుతున్నారు. ముందు జాగ్రత్త చర్యగా పూడికతీత పనులు చేపడుతున్నారు. ఈఈ రాజ్‌కుమార్ నేతృత్వంలో డిప్యూటీ ఈఈలు రామచంద్రరాజు, శ్రీరాములు, ఏఈలు అవినాశ్, భరత్, న్యాక్ ఏఈ వెంకటేశ్‌తో కలిసి పనులు చేపడుతున్నారు.

పనులు పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి
సెంట్రల్ జోన్ అదనపు డీసీపీ ఆనంద్

కవాడిగూడ, మార్చి 28: త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సెంట్రల్ జోన్ అదనపు డీసీపీ ఆనంద్ అన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గాంధీనగర్ ఏసీపీ వై. మొగిలయ్య, దోమలగూడ, గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్‌లు దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డి. రాజు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో 10 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. లేక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, దోమలగూడ డీఐ వరప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి క్రిమినల్ కోర్టులో గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సభ్యుడిగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ – గోల్నాక, మార్చి 28

నల్లకుంటలో కిషన్‌రెడ్డి పర్యటన

నల్లకుంటలో పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, మార్చి 28 : బస్తీబాటలో భాగంగా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి గురువారం నల్లకుంట డివిజన్‌లోని పలు ప్రాంతాలలో పర్యటించారు. కార్పొరేటర్ వై.అమృత, పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావులతో కలిసి చైతన్యనగర్, సంజీవయ్యనగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాలలో పాదయాత్ర చేశారు. బస్తీల పెద్దలు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులను కలిసి ముచ్చటించారు. నియోజకవర్గం కన్వీనర్ శ్యామ్‌రాజు, డివిజన్ కన్వీనర్ కె.బి. నర్సింగ్‌రావు, మధుసూదన్‌యాదవ్, మురళి, శ్రీనివాస్, ధర్మేందర్, లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.

హర్రాస్‌పెంటలో ఉచిత వైద్యశిబిరం

కాచిగూడ, మార్చి 28: హిందూ శ్మశానవాటిక ప్రభందక సమితి ఆధ్వర్యంలో హర్రాస్‌పెంట ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఉచిత వైద్యశిబిరాన్ని ప్రతిరోజూ నిర్వహిస్తున్నట్లు అంబర్‌పేట శ్మశానవాటిక ప్రభందక కమిటీ చైర్మన్ ఎస్.గోపాల్‌రావు తెలిపారు. బీపీ, షుగర్, నరాలు, నడుము, మెడ, లావు, పొట్ట తగ్గడానికి అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 7286070331లో సంప్రదించవచ్చును.

చికిత్స పొందుతూ యువతి మృతి

కాచిగూడ,మార్చి 28: ప్రమాదవశాత్తు రైలు దిగుతుండగా ఓ యువతి జారిపడి తీవ్ర గాయాలతో దవాఖానలో చికిత్సపొందుతూ మృతి చెం దింది. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ ప్రాంతానికి చెందిన రమేశ్ భార్య అనిత(28)ఈ నెల 26న కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం–2లో ఎంఎంటీఎస్ రైలు దిగుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి తలకు తీవ్ర గాయమైంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆ యువతిని మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించా రు. చికిత్సపొందుతూ గురువారం మృతి చెందింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

70 శాతం మందికి ఐరన్, క్యాల్షియం లోపం

నిజాం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రముఖ వైద్యురాలు డాక్టర్ నర్మదా హెచ్

సుల్తాన్‌బజార్,మార్చి 28 : పేద, ధనిక భేదం లేకుండా దేశ వ్యాప్తంగా 70 శాతం మహిళలు ఐరన్, క్యాల్షియం లోపంతో బాధడుతున్నారని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ నర్మదా హెచ్ పేర్కొన్నారు. ఈ మేరకు నిజాం కళాశాలో కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. ఇటీవల గ్రామాల్లో జరిపిన ఓ అధ్యయనంలో నాలుగు పదుల వయస్సులోనే మహిళలు 80 ఏండ్ల వయసులో ఉన్నట్లుగా కనిపిస్తున్నారని, దీనికి ప్రధాన కారణం ఐరన్, క్యాల్షియం లోపమేనని అన్నా రు. ఈ విటమిన్ల లోపంతో మహిళలు రక్త హీనత, ఎముకల బలహీనత బారి న పడుతున్నారని, ఐరన్ అండ్ క్యాల్షియం సమృద్ధిగా లభించే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల మహిళలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. 12 ఏళ్ల నుంచి 22 సంవత్సరాల వయస్సు గల బాలిక ల ఆరోగ్యం పట్ల వారి కుటుంబాలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 40 ఏండ్లు దాటిన ప్రతి మహిళ గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండటానికి మూడు దశల్లో వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలిపారు. జంక్ ఫుడ్, బేకరీ ఫుడ్ తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు శాతం విపరీతంగా పెరుగుతుందని, థైరాయిడ్ హార్మోన్స్ ఇన్‌బాలెన్స్, డయా బెటీస్ తదితర రోగాలు వస్తాయని వీటికి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కోర్ట్ రిటైర్డ్ ప్రిన్సిపల్ జడ్జి ఉదయ గౌరీ మాట్లాడుతూ.. తనలో ఉన్న శక్తిని గమనించి కోరుకున్న రంగంలో అవకాశాలను వెతుక్కోవాలని విద్యార్థులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ హై కోర్టు ప్లీడర్ షాజియా పర్వీన్ మాట్లాడుతూ మహిళల్లో ఎంతో శక్తి దాగి ఉందని పోరాడి ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా ఆరుగురు మహిళా స్వీపర్లకు బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు. నోవో స్పేస్ డైరెక్టర్ ఇంజినీర్ వి.చెన్నకేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా, కళాశాల ఎంపవర్‌మెంట్ సెల్ కో–ఆర్డినేటర్ ఎస్. ప్రవంతి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ గీత, అకాడమిక్ కో–ఆర్డినేటర్ డాక్టర్ రేణుక, డాక్టర్ బి. మాధవీలత, సిబ్బంది పాల్గొన్నారు.